
ములుగులో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం : పాలాభిషేకం కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు


గోవిందరావుపేట : తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రేవంత్‌ది విధ్వంస పాలన

- కాంగ్రెస్ తల్లి వద్దు.. తెలంగాణ తల్లి కావాలి
- విగ్రహ మార్పుపై బీఆర్ఎస్ నేతల మండిపాటు
- ములుగు, జయశంకర్ జిల్లాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గణపురం : పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కృష్ణకాలనీ/ గణపురం/ ములుగు రూరల్/ ఏటూరునాగారం/ గోవిందరావుపేట, డిసెంబర్ 10 : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో విధ్వంస పాలన చేస్తున్నాడని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల అధ్యక్షులు గండ్ర జ్యోతి, కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారావు, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు మంగళవారం రెండు జిల్లాల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో నేతలు మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లలో అన్ని వర్గాలకు న్యాయం చేశారని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ప్రజల్లో ఆయన పేరును చెరిపేయాలని నేటి సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేని దద్దమ్మ రేవంత్‌రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు తూడ్చివేస్తానని పగటి కలలు కంటున్నాడన్నారు. ప్రజల పక్షాన కొట్లాడుతున్న నాయకులపై కేసులు పెడుతూ అరెస్టులు చేస్తూ కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. తెలంగాణ రాజముద్రలోని చార్మినార్, కాకతీయుల తోరణం తీసేసే కుట్ర చేస్తున్నాడన్నారు. తె లంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ రంగుతో ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి రేవంత్ రాక్షసానం దం పొందుతున్నాడన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహాన్ని బీఆర్ఎ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో నేతలు, ప్రజా ప్రతినిధులు పాలతో కడిగి, పంచామృతాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్, కౌన్సిలర్లు జక్కం రవికుమార్, మేకల రజితా మల్లేష్, లింగంపల్లి మురళీధర్, దార పూలమ్మ, మంగళపల్లి తిరుపతి, కో ఆప్షన్ సభ్యుడు దొంగలు ఐలయ్య, జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, నాయకులు బండారి రవి, మామిడి కుమార్, సింగవేణి చిరంజీవి, పోలవేణి అశోక్, బుర్ర కుమారస్వామి, కృష్ణమూర్తి, పైండ్ల తిరుపతి, బాలరాజ్, వెంకన్న, రాజు, శేఖర్, భాగ్యలక్ష్మి, స్వప్న, యూత్ నాయకులు, గండ్ర యువసేన నాయకులు పాల్గొన్నారు. గణపురం మండలం చెల్పూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లూరి శ్రీను, నాయకులు కోల రవీందర్, బోపన రాజయ్య హాజరయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పోరిక విజయ్‌రామ్‌నాయక్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మోహన్, నాయకులు వెల్పూరి సత్యనారాయణ, సానికొమ్ము ఆదిరెడ్డి, నాయకులు భాస్కర్, కోగిల మహేశ్, గజ్జి నగేశ్, మేర్గు సంతోశ్, మహేందర్, కాసీం, మహేందర్, ముబిన్ పాల్గొన్నారు. ఏటూరునాగారంలో విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు నూతి కృష్ణమూర్తి, తుమ్మ మల్లారెడ్డి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఖాజాపాషా, తాడూరి రఘు, సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, గండపెల్లి నర్సయ్య, కాళ్ల రామకృష్ణ, ఖలీల్, ఈసం స్వరూప, కాత యాదగిరి, లొటపెట్టల రాజేశ్, బట్టు రమేశ్, చిప్ప నాగరాజు, మందపల్లి చంద్రం, వావిలాల కిశోర్, దడిగల లక్ష్మణ్, నార ప్రశాంత్, మెరుగు రఘు, జూపాక నవీన్ పాల్గొన్నారు. గోవిందరావుపేటలో మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సీనియర్ నాయకులు హేమాద్రి, రమేశ్, నాయకులు పూర్ణచందర్, బాబర్, చందూలాల్, రాణి, మోహన్, పక్రోద్దీన్, రమేశ్, రఘువీర్, ప్రసాద్, మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

తొమ్మిది కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు

ములుగురూరల్, డిసెంబర్ 10 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16 తేదిలలో నిర్వహించే గ్రూప్-2 పరీక్షలకు తొమ్మిది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ టి.ఎస్. దివాకర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని అన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, క్యాలిక్‌లేటర్లను పరీక్ష కేంద్రాలకు అనుమతించేది లేదని అన్నారు. అభ్యర్థులు బూట్లు ధరించకుండా చెప్పులను మాత్రమే ధరించి రావాలని సూచించారు. హాల్‌టికెట్లపై ముద్రించిన సూచనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలను రాయాలని అన్నారు.

లేఖలు చూపిస్తే సమాచారం అందించాలి

ములుగురూరల్, డిసెంబర్ 10 : స్వదేశీ చారిటబుల్ ట్రస్ట్ అనే సంస్థ పేరిట లేఖలు చూపిస్తే రైతులు వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సీహెచ్ తేజోవతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వదేశీ చారిటబుల్ ట్రస్ట్ అనే సంస్థ రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డాక్టర్ గోపి సంతకాన్ని పోర్జరీ చేసి నకిలీ ఉత్తర్వులను సృష్టించి అధికారులను, రైతులను మోసం చేస్తున్నట్లు ఒక ప్రకటన ద్వారా రాష్ట్ర సంచాకులు తెలియజేశారని అన్నారు. జిల్లాలోని రైతులు అప్రమత్తంగా ఉండి సంబంధిత ట్రస్ట్ పేరుతో తమశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

అగ్ని ప్రమాదంలో మహిళకు గాయాలు

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 10 : బర్లగూడెం గ్రామానికి చెందిన కళావతి మంగళవారం ఉదయం తన వరి పొలంలో 2వ పంట సాగు చేసేందుకు పొలంలో ఉన్న వరి దంటును శుభ్రం చేసి తగలబెట్టేందుకు వెళ్లినట్లు తెలిపారు. మంటలు తీవ్రంగా చెలరేగి పక్క పొలంలో ఉన్న వరి ధాన్యం వైపునకు మంటలు వెళ్లాయి. గమనించిన కళావతి కంగారులో మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆమెకు మంటలు అంటుకోగా స్థానికులు గమనించి మంటల నుంచి ఆమెను రక్షించి మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

కలెక్టరేట్ ఎదుట పేదల నిరసన

ములుగురూరల్, డిసెంబర్ 10 : ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలను అందించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన ముంజాల భిక్షపతిగౌడ్ ఆధ్వర్యంలో నిరుపేదలు నిరసన వ్యక్తం చేశారు. భిక్షపతి మాట్లాడుతూ గత 30యేళ్లుగా నిరుపేదలు కిరాయి ఇండ్లలో నివసిస్తూ అద్దె కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంటి స్థలాలను అందిస్తే గుడిసెలు వేసుకోని జీవించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ఝాన్సీ, గద్దల లక్ష్మి, మున్నీ, సరోజన పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన డీఈవో

ములుగురూరల్, డిసెంబర్ 10 : జాకారం సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో నేడు, రేపు నిర్వహించే సైన్స్‌ఫెయిర్ ఏర్పాట్లను డీఈవో పాణిని మంగళవారం పరిశీలించారు. జిల్లా నుంచి 23ప్రాజెక్టు ఇన్స్‌ఫేయిర్‌కు ఎంపికయ్యాయని, వాటిని గైడ్ టీచర్లు విద్యార్థులను రప్పించి ప్రదర్శించాలని ఆదేశించారు.

గర్భిణులకు మెరుగైన సేవలు అందించాలి

ములుగురూరల్, డిసెంబర్ 10 : ప్రభుత్వ దవాఖానలకు వచ్చే గర్భిణులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో గర్భిణులకు అందించాల్సిన సేవలపై ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విపిన్‌కుమార్ వివిధ రకాల వ్యాధుల లక్షణాలు, వాటి నివారణ చర్యలపై వివరించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్, పవన్‌కుమార్, రణధీర్, ప్రసాద్, ఇన్‌చార్జి డెమో సంపత్, ప్రోగ్రాం ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

ములుగురూరల్, డిసెంబర్ 10 : చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్తున్న ఆశ కార్యకర్తలను ప్రభుత్వం పోలీసులతో అరెస్టులు చేయించడం సరికాదని, ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ దావూద్, రత్నం రాజేందర్ అన్నారు. మంగళవారం వారు మాట్లాడారు. ఫిక్స్‌డ్ జీతం కోసం పోరాటంటే వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్బంధించడం ఏమిటని ప్రశ్నించారు. ఆయన వెంట నాయకుడు బోడ రమేశ్ ఉన్నారు.

సునీల్‌కు అవార్డు ప్రదానం

చిట్యాల, డిసెంబర్ 10 : మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన కవి, రచయిత మ్యాదరి సునీల్‌కు అవార్డు వరించింది. వివెంటేజ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి హైదరాబాద్‌లో సూపర్ స్టార్ లిరిక్స్ అచీవ్ మెంట్ ఆఫ్ ది ఇయర్-2024 గాను అవార్డులను ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా సునీల్ రచనలకు సినీ ప్రముఖులతో అవార్డును అందజేసినట్లు చెప్పారు. ఈవెంట్ సీఈవో ప్రసాద్‌కు సునీల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మణాచార్యులకు ఉత్తమ అర్చక రత్న అవార్డు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 10 : ఉత్తమ అర్చక రత్న నేషనల్ అవార్డుకు భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి గ్రామానికి చెందిన సిరిసినగండ్ల లక్ష్మణా చార్యులు ఎంపికయ్యారు. ఈ మేరకు బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మంగళవారం ఆయనకు సెలెక్ట్ పత్రాన్ని అందజేశారు. జనవరి 15న న్యూఢిల్లీలో జరిగే సమావేశంలో లక్ష్మణా చార్యులు అవార్డు అందుకోనున్నారు. అవార్డుకు సెలెక్ట్ చేసిన వంగ కుమారస్వామికి లక్ష్మణా చార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అడవులకు నిప్పు మనుగడకు ముప్పు

గోవిందరావుపేట, డిసెంబర్ 10 : అడవులకు నిప్పు పెట్టడం ద్వారా మానవళి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని పస్రా రేంజ్ అధికారి మాధవి శీతల్ అన్నారు. మండలంలోని చల్వాయి ఆశ్రమ పాఠశాలలో మంగళవారం అడవుల్లో అగ్ని ప్రమాదాలపై జరిగే నష్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎఫ్ఎస్ఓ వేణుగోపాల్, దీప్‌లాల్, అర్జున్ ఉన్నారు.

పశువైద్యశాల బిల్డింగ్ పనులు మొదలు పెట్టాలి

కన్నాయిగూడెం, డిసెంబర్ 10 : పశు వైద్యశాల బిల్డింగ్ పనులను వెంటనే చేపట్టాలని బీజేపీ రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు పల్లా బుచ్చయ్య కోరారు. మంగళవారం మండలకేంద్రంలో శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాల బిల్డింగ్‌ను మండలపార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వైద్యశాలకోసం నూతన బిల్డింగ్‌కు రూ.30లక్షలు కేటాయించిందన్నారు. వెంటనే ఎన్నికలకోడ్ రావడంతో పనులు ప్రారంభం కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి యేడాది దాటినా పనులు చేపట్టకుండా కాలం వెల్లదీస్తున్నదని మండిపడ్డారు. వెంటనే పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, భద్రయ్య, దుర్గయ్య, రాములు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

కాటారం, డిసెంబర్ 10 : జాదురావుపేట అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ ఆత్మకూరి రాజయ్య మంత్రి శ్రీధర్‌బాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇప్పలపల్లి నుంచి జాదురావుపేట చెరువు వరకు రహదారి, చెరువు అభివృద్ధి, గూడూరు నుంచి విలాసాగర్ వరకు రోడ్డు నిర్మించాలని కోరారు.

వయోజన విద్యా సెంటర్ ప్రారంభం

కాటారం, డిసెంబర్ 10 : మండలంలోని దేవరాంపల్లి చర్చిలో హైదరాబాద్‌కు చెందిన సేవాభారతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వయోజన విద్యా సెంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. వయోజన విద్య టీచర్స్‌కు పలకలు, బల్పాలు, పుస్తకాలు అందజేశారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ప్రవీణ్‌కుమార్ కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సుగుణ, డెవిడ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

రూ.69వేల రికవరీకి ఆదేశం

తాడ్వాయి, డిసెంబర్ 10 : మండలంలోని పలు గ్రామాల్లో 2023-24 సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల వివరాలతోపాటు నిధుల వినియోగంపై మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. ప్రొసీడింగ్ అధికారి వెంకటనారాయణ వివిధ పనులపై ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టిన పనుల వివరాలపై ఫీల్డ్ అసిస్టెంట్లతో ఆడిట్ నిర్వహించారు. చేపట్టిన పనులు ఖర్చుల వివరాలను రికార్డులను పరిశీలించారు. మొత్తం సంవత్సర కాలంలో రూ.కోటి 69లక్షల పనులు నిర్వహించినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వివరించారు. మండలంలోని 18పంచాయతీల్లో దుర్వినియోగం అయిన రూ.69వేలను ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. ఆడిట్‌లో ఎంపీడీవో సుమనవాణి, డీవీఈ సాంబయ్య, ఎస్ఆర్పీ రమేశ్, ఏపీవో అనిల్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

ములుగురూరల్, డిసెంబర్ 10 : జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ దివాకర మంగళవారం స్వచ్ఛభారత్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు విధిగా తమ ఇంటి పరిసరాల్లో మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో మల్లంపల్లి, గోవిందరావుపేట, రాజుపేట, నల్లగుంట, రాజన్నపేట గ్రామాల్లో స్వచ్ఛసుందర్ సౌచాలయాలను గుర్తించి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డీపీవో దేవరాజు, అధికారులు ఉన్నారు.

పుట్టుకతోనే హక్కులు లభిస్తాయి

ములుగురూరల్/ఏటూరునాగారం/మహదేవపూర్, డిసెంబర్ 10 : భూమి మీద జీవించే ప్రతి మనిషికి పుట్టుకతోనే హక్కులు లభిస్తాయని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. మంగళవారం ఇంచర్ల సమీపంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో, ఏటూరునాగారం, మహదేవపూర్ డిగ్రీ కళాశాలల్లో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమాలు నిర్వహించారు. ములుగులో మహేందర్ పాల్గొని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు వైష్ణవి, బాబు, ప్రిన్సిపాల్స్ రేణుక, జన్ను విజయ్‌కుమార్, అధ్యాపకులు కే రమేశ్, డీ నవీన్, ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త వెంకటయ్య, ఏసీ కోఆర్డినేటర్ డీ శ్రీనివాస్, కల్చరల్ ఇన్‌చార్జి రాజు, పరశురాములు, రజిత, రాజేందర్, పీ జ్యోతి, భాస్కర్, ఫాతిమా, సంపత్, సుమలత, జీవవేణి పాల్గొన్నారు.

రామాలయాన్ని సందర్శించిన అధికారి

ఏటూరునాగారం, డిసెంబర్ 10 : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ పర్యాల ఇన్‌స్పెక్టర్ నందనం కవిత మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకుడు నాగేశ్వర్‌రావుశర్మ ప్రత్యేక పూజలు చేసి కవితను ఆశీర్వదించారు. అనంతరం ఆమె ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలు, ఆస్తులు, భూముల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆలయ చరిత్రను అర్చకులు వివరించారు. దేవాలయాన్ని ఎండోమెంటులో చేర్చాలని కోరుతూ ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అలువాల శ్రీనివాస్, కత్తెర శ్రీనివాస్, ధీన బాంధవస్వామి కోరారు. అనంతరం కవితను సన్మానించారు. అర్చకులు సూర్యనారాయణశర్మ, సంతోశ్, లక్ష్మి, వీణారాణి పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం వద్ద పటిష్ట నిఘా

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 10 : ఈవీఎం గోడౌన్ భద్రతకు పటిష్టమైన నిఘా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం ఆయన వంద పడకల దవాఖాన పక్కన ఉన్న గోదామును తనిఖీ చేశారు. గోడౌన్‌లోని సీసీ కెమెరాలు, భద్రతా పరిస్థితులు, రికార్డులను పరిశీలించారు. అనంతరం లాక్ బుక్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ భద్రతకు ఎల్లప్పుడూ పటిష్ట నిఘా ఉంచాలని ఆదేశించారు. సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఆయన వెంట ఎలక్షన్ డీటీ అబ్బాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, గోదాం సిబ్బంది ఉన్నారు.

రామప్ప సరస్సు తైబందీ ఖరారు

వెంకటాపూర్, డిసెంబర్ 10 : మండలంలోని రామప్ప చెరువు తైబందీ పూర్తిస్థాయి ఆయకట్టు సాగుకు నీరు విడుదల చేయాలని అధికారులు తీర్మానం చేశారు. ఈ మేరకు పాలంపేట గ్రామంలోని రైతువేదికలో రామప్ప చెరువు నీటిమట్టం 29.01అడుగుల వరకు ఉన్నందున 5180 ఎకరాల సాగుకు అన్ని కాలువల ద్వారా నీటిని అందించడానికి ఇరిగేషన్ అధికారులు తీర్మానం చేశారు. జనవరి 1వ తేదీన నీటిని వదిలి 130రోజులపాటు నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ కే నారాయణ, డీఈ రవీందర్‌రెడ్డి, ఏఈలు వీ జయంతి, ఎస్ సుచరిత, మండల ప్రత్యేక అధికారి బాలస్వామి, తహసీల్దార్ విజయభాస్కర్, ఆర్ఐ రమేశ్, ఏవో శైలజ, ఏపీఎం అలువాల రవి, ఏఈవోలు, నాయకులు భగవాన్‌రెడ్డి, బండి శ్రీను, బుర్ర సమ్మయ్య, రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సన్మానం

చిట్యాల, డిసెంబర్ 10 : బయోసైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని కీసర కీర్తి, జూకల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కొడాలి ప్రవంతి జిల్లా స్థాయికి ఎంపికకడంతో మంగళవారం వారిని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సన్మానించారు. మెమెంటోలు, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నీలం రవీందర్, వాసాల వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, వాణి రాజు, శివ, రామస్వామి, భాస్కర్, ఉమాదేవి, రంజిత్ కుమార్, స్వరూప, రూపశ్రీ, మహ్మద్ రఫీ, రవీందర్, యోగానంద చారి, రామకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

గోవిందరావుపేట, డిసెంబర్ 10 : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో గోపి శెట్టి ఐలయ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం పండుగలు చేసుకోవడం కాదని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, రైతు భరోసా ఏమైందని ఆయన ప్రశ్నించారు. రైతుల ధాన్యాన్ని మిల్లర్లు క్వింటాకు 4నుంచి 5కేజీల వరకు దోపిడీ చేస్తున్నారని, అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు పొదిళ్ల చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, కడారి నాగరాజు, గొంది రాజేశ్, కోటి కృష్ణారావు ఉన్నారు.

మేడారంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

తాడ్వాయి, డిసెంబర్ 10 : మండలంలోని మేడారం జాతర పరిసరాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. సమ్మక్క-సారలమ్మల మినీ జాతర సమీపిస్తుండటంతో భక్తుల తాకిడి పెరుగుతున్నందున డీపీవో దేవరాజ్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి కొర్నిబెల్లి సతీశ్‌కుమార్ రాజమండ్రి నుంచి 60మంది పారిశుధ్య కార్మికులను తీసుకువచ్చి మంగళవారం నుంచి పారిశుధ్య పనులు చేపడుతున్నారు. చిలకలగుట్ట, అమ్మవార్ల గద్దెలు, ఆర్టీసీ బస్టాండ్, జంపన్నవాగు తదితర ప్రాంతాల్లో భక్తులు విడిచి వెళ్లిన ఆహార పదార్థాలతోపాటు ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు ఎత్తివేస్తున్నారు. నాలుగు టీంలుగా విభజించి పారిశుధ్య పనులు చేపడుతున్నామని కార్యదర్శి సతీశ్‌కుమార్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు స్వీకరించాలి

ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర, భూపాలపల్లి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

మాట్లాడుతున్న ములుగు కలెక్టర్ దివాకర

ములుగురూరల్/భూపాలపల్లి రూరల్, డి సెంబర్ 10 : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రకటించిన పోలింగ్ కేంద్రాలపై ఈ నెల 12 వరకు అభ్యంతరాలు తెలియజేయాలని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర, భూపాలపల్లి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లలో వారు డీపీవో లు దేవరాజు, నారాయణరావుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల ముసాయిదాను ప్రకటించామని తెలిపారు. ములుగు జిల్లాలో మొత్తం 174 జీపీలు, 1556వార్డులు ఉండగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ 1451తోపాటు అదనంగా 26పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని తెలిపారు. ఈ నెల 12న అన్ని మండలాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవోలు సమావేశం నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13న పరిష్కరించి 17వ తేదీన అన్ని మండలాలు, గ్రామపంచాయతీల్లో తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని 240 గ్రామ పంచాయతీల పరిధిలో 2,044 వార్డులున్నాయని, 2,95,246 మంది ఓటర్లు ఉండగా, 2,044 పోలింగ్ కేంద్రాల ముసాయిదాను ప్రకటించినట్లు చెప్పారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్న కేంద్రాలను విడదీసి అవసరమైన చోట నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, కుటుంబ సభ్యుల ఓట్లు వేర్వేరు కేంద్రాల్లో ఉంటే ఒకే చోటకు చేరుస్తూ ఈ జాబితాలు రూపొందించారని తెలిపారు.

రామప్పను సందర్శించిన అధికారులు